REGD: NO. H. 18 విడిప్రతి 0–20 న.పై. 10–7–64 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 28



బదిలీ అయిన జిల్లాపౌరసంబంధ శాఖాధికారి శ్రీ ఎం. రామరెడ్డికి నెల్లూరు జర్నలిస్టుల పిక్నికు సత్కారం. చిత్రంలో నిల్చున్నవారిలో ఎడమనుండి ఏడవవారు శ్రీ రామరెడ్డి.

★ అనుకున్నంతా జరిగింది! ★

# ఆంధ్రప్రభుత్వ చర్యకు కోర్టు అభిశంసన!

## సమితుల పునర్నిర్మాణం చట్టవిరుద్ధమని హైకోర్టు తీర్పు చెప్పింది

## పొరపాట్లు సవరించుకుంటారా? శాసనసభముద్ర వేయించుకుంటారా?

పల్లి స్వర్గానవున్న బమ్మెర పోతనామాత్యుడు ఎంత చక్కగా చెప్పాడు- "లా వొక్కింతయులేదు ......" అని. ఇందులో శ్లేషార్థాన్ని లాగుతూ మరో పల్లి స్వర్గానవున్న మహానుభావుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మరింత చక్కగా చెప్పాడు— "లా (న్యాయం, ధర్మం) వొక్కింతయులేదు..." అనిఅన్నారాయన! ఎంత చక్కగా అమరిపోయింది ఈ అర్థం నేటి మన సమాజ పోకడలకు!

ఈ మంగళవారం హైదరాబాద్ లో పంచాయతీ సమితులపై 1500 పేజీలు కలిగిన హైకోర్టుతీర్పు వెలువడిన సమ్మటు-ప్రజా స్వామ్యానికి యెంత టి మానభంగం జరిగిపోయిందో ఇప్పుడు మళ్ళీ వొకసారి అనుభవంలోకి వచ్చింది.

రాష్ట్రం లో కం గా మొట్టమొదట కొత్తగా పునర్నిర్మాణమై యేర్పడిన గూనూరు సమితుల్ని సమితులను సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్లువేయబడ్డాయి. ఈ కేసులు రాష్ట్రంలో యింత సంచలనాన్ని గల్గించగలవని అనాడు చాలమంది వూహించలేకపోయారు. కాని క్రమంగా హైకోర్టులో-సమితులపునర్నిర్మాణంఎంతో అక్రమంగా, అన్యాయంగా, చట్టవ్యతిరేకంగా జరిగిపోయినదంటూ 56 రిట్లు వేయబడ్డాయి. అప్పుడు, రాజకీయ పరిశీలకులు కళ్లుతెరచి యిదేదో పెద్ద తుఫానునే సృష్టించవచ్చునని వూహించారు. అను కొన్నట్లుగానే హైకోర్టుతీర్పు వెలువడింది, ప్రభుత్వ వైఖరి వెనుకవున్న చీకటి కోణాలను బయటపెట్టింది.

జిల్లా పరిషత్ - పంచాయతీ సమితుల చట్టం యేర్పడి, అందులోని సూత్రాలు నిర్దేశించిన విధంగా, పలానా పలానా గ్రామాలనుకలిపి పలానా పలానా సమితులుగా నిర్ణయించి, యేర్పరిచిన తర్వాత కొన్నాళ్ల కాగానే ఆ చట్టంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వం తన చిత్తానుసారం వాటినిమార్చి, గ్రామాలను తారుమారుచేసి, పొలిమేరలను చెల్లాచెదరుచేసి, యిందుకై ప్రత్యేకంగా నియమింపబడిన హాయికమిటీ నివేదికలోని కొన్ని ముఖ్యాంశాలనుకూడా ఉల్లంఘించేసి, కొన్నిసమితులను కేవలం ఒక ప్రభుత్వ ప్రకటనద్వారా యేర్పరచడానికి ప్రభుత్వానికి అధికారం వుందా- అనే సమస్యను హైకోర్టు క్షుణ్ణంగా పరిశీలించి చట్టరీత్యా ఒకప్పుడు యేర్పడిన సమితులను కార్యనిర్వాహకవర్గ చర్యద్వారా యిట్లా ప్రభుత్వం రద్దుచేయడానికి వీల్లేదని, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితుల చట్టం లోని 3 (3)వ సెక్షన్ ప్రకారం అది చెల్లనేరదని హైకోర్టు తీర్పుచెప్పింది. ఇది ప్రభుత్వ చర్యను అభిశంసించడమే అవుతుంది!

మన రాష్ట్రంలో ముందు 448 సమితులుంటే ఈసంవత్సరం మే 15 తేదిన ప్రభుత్వవుత్తర్వుతో పునర్నిర్మాణమైన సమితుల సంఖ్య 321 కి వచ్చింది. అంటే 127 సమితులు రద్దయి కొత్తగా యేర్పడ్డ సమితులలో ఆ గ్రామాలు సంలీనమయ్యాయి. ఇప్పుడు హైకోర్టు తీర్పువల్ల పాతసమితులన్నీ యధాతథంగా వుంచి ఎన్నికలు జరపాలి. అంటే ఇటీవల జరిపించిన సమితుల ఎన్నికలు రద్దయి పోవాలి.

ఇది ప్రధానంగా సాంకేతికమైనలోపం. న్యాయశాస్త్రరీత్యా యేర్పడిన ఈ సాంకేతికమైన లోపాలను పైపై పూతలతో ప్రభుత్వం సరిదిద్దు కుంటుందా? లేక సమితుల పునర్నిర్మాణం వెనుకవున్న పాలకవర్గ పార్టీ ప్రయోజనాలకు స్వస్తిచెప్పి తీర్పును గౌరవిస్తుందా అనేవే వేచిచూడవల్సిన అంశాలు.

—రొరవ 7.వ పేజీలో



ఆంధ్రలో పంచాయతీరాజ్యాన్ని అల్లకల్లోలం చేసిన మంత్రి డాక్టరు చెన్నారెడ్డి


## శ్రీ బ్రహ్మయ్యకు కౌన్సిల్ అధ్యక్షత?



శాసనమండలి అధ్యక్షులు, వయోవృద్ధులైన శ్రీ మాడపాటి హనుమంతరావు గారు రాజీనామా యిచ్చారు. వారి స్థానంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్న పరాకవృద్ధులు శ్రీ గొట్టిపాటి

—రొరవ 7.వ పేజీలో


## APPEAL TO GRADUATE VOTERS



Dear friends,

At the instance of friends, I am seeking re-election to the ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL from the Rayalaseema East Graduates (Nellore & Chittoor Districts) Constituency. I solicit your esteemed FIRST VOTE in my favour and enable me to win and continue to be of service to you as before.

Yours as ever,

Dr. M. V. Krishna Reddy,
M.B.,B.S., M.L.C.,

Hony. Physician, Govt. Head Quarters Hospital, Nellore

## రాయలసీమ తూర్పు

(నెల్లూరు - చిత్తూరు జిల్లాలు)

పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లకు

## డి. శ్రీకృష్ణ, బి.ఎ., బి.ఎల్.

**** విజ్ఞప్తి ****



నేను శాసనమండలికి రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గమునుండి పోటీచేయుచున్న విషయము మీకు విదితమే. పురయ జిల్లాలతో కూడిన విస్తృతమైన ఈ నియోజకవర్గములో ఓటర్లనందరిని కాలవ్యవధిలేక నేరుగా కలుసుకొనలేక పోయినందుకు క్షమించ కోరెదను. ప్రభుత్వం వారు నిర్దేశించిన ఆయా పోలింగు కేంద్రములకు 12–7–64 తేది (ఆదివారం) శ్రమయని భావించక పోయి, రాజ్యాంగ బద్ధమైన మీ ఓటు హక్కును సద్వినియోగ పరచ గోరెదను.

విజ్ఞానవంతులైన పట్టభద్రులు ఎదుర్కొనుచున్న సమస్యల పరిష్కారానికి శాసన మండలి ద్వారా ప్రజాసేవారంగములో ప్రత్యక్షముగా పాల్గొనే సదవకాశము కల్పించేందుకు తమ మొదటి ఓటును నా కొసంగి నా విజయమునకు తోడ్పడ ప్రార్థన.

మీ సహకార సానుభూతుల నభిలషించు,

డి. శ్రీకృష్ణ. (అడ్వొకేటు.)

